అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 16 సెప్టెంబర్ 2024 పేజీలు : 04


# ఇండియా-ఏ విజయభేరీ

- 186 పరుగుల తేడాతో ఇండియా బీ జట్టుపై విజయం
- వీరోచిత ఇన్నింగ్స్ ఆడిన తెలుగు తేజం రిఖీ బుయ్
- ఇండియా సీ,బీ మ్యాచ్ డ్రా





**అనంతపురం క్లాక్‌టవర్,సెప్టెంబర్ 15,ప్రభాతవార్త**

దులీప్ ట్రోఫిలో ఇండియా ఏ జట్టు విజయ బేరీ మోగించింది.ఆదివారం ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్‌లో ఇండియా డీ తో జరిగిన మ్యాచ్‌లో 186 పరుగుల భారి తేడాతో ఇండియా జట్టు గెలుపోందింది.తెలుగు తేజం రిఖీ బుయ్ వీరోచిత ఇన్నింగ్స్‌తో సెంచరి సాధించిన ఆతనికి తోడు ఏవరు క్రీజ్‌లో నిలడబక పోవడంతో బీ జట్టు 301 పరుగులుకు అలౌట్ అయింది.ఏ జట్టు అల్ రౌండర్

మిగతా 3లో...

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రజలకోసం మెరుగైన రహదారులు..
- మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి, సత్యకుమార్ యాదవ్



బస్సును ప్రారంభిస్తున్న దృశ్యం

**ధర్మవరం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెరుగైన రహదారులు నిర్మిస్తామని రాష్ట్ర ప్రజల సౌకర్యం మరిన్ని ఆర్టిసి బస్సులతోపాటు ఎలక్ట్రికల్ బస్సులు కూడా త్వరలో ఏర్పాటు చేస్తామని ప్రజా సంక్షేమమే ఎన్‌డిఏ ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని రవాణా శాఖ యువజన క్రీడా శాఖ మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ త ఎలిపారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణంలో ఆరు నూతన బస్సులను వారు పూజలు నిర్వహించిరిబ్బన్ కట్ చేసిప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వైఎస్ఆర్ ప్రభుత్వ హయాంలో ఆర్టిసిని విలీనం చేశారే కానీ సమస్యలు పరిష్కరించకపోవడం వలన ఆర్టిసి ఉద్యోగుల యొక్క భద్రత జీవన విధానం కుంటు పడిందని వారు మండి పడ్డారు. అంతేకాకుండా వైఎస్ఆర్‌సిపి కార్యాలయాల కోసం ఆర్టిసి స్థలాలను కూడా తాకట్టు పెట్టడం జరిగిందని వారు గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో జాతీయ రహదారులు కేంద్ర ప్రభుత్వం అనుమతించినప్పటికీ వైఎస్ఆర్ ప్రభుత్వం భూమిసేకరించకపోవడం వల్ల నేడు రహదారులు నిర్మించ లేకపోయామని తెలిపారు. అనంతరం నూతన బస్సులో వారు కొద్దిసేపు ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో ప్రజారవాణా అధికారి మధుసూధన్, డిపో మేనేజర్లు సత్యనారాయణ, షేక్ ఇనాయతుల్లా, సూపర్‌వైజర్లు సికిందర్, శ్రీరాములు డిపో ఉద్యోగులు, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, డిఎస్పీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతా రాహిత్యమైన వ్యక్తి ప్రతిపక్ష నాయకుడిగా ఉండడం రాష్ట్ర దురదృష్టకరం

- మంత్రి సత్యకుమార్ యాదవ్



మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**

ధర్మవరం పట్టణంలో ఆదివారం మధ్యాహ్నం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఏ రాజకీయ పార్టీకైనా మూల స్తంభాలు కార్యకర్తలేనని, కార్యకర్తల సంఖ్యను పెంచుకోవడనాఇకి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేస్తామన్నారు.

**మాజీ ముఖ్యమంత్రిపై విమర్శలు చేసిన మంత్రి సత్యకుమార్‌యాదవ్.. :**

రాష్ట్రంలో ఒకపక్క వరదలు వచ్చి ఇబ్బందులు పడుతుంటే ప్రకాశం బ్యారేజ్ కొట్టుకుపోవడానికి పడవలు వదిలారంటే వారు ఎంత అరాచకవాదులో అర్థం చేసుకోవాలన్నారు. ప్రజలు ఇంతగా బుద్ధిచెప్పానా ఇంకా మారకపోతే ఎలా అని పరోక్షంగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై విమర్శలు చేశారు. విజయవాడలో వరదలు వచ్చి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రితోపాటు మంత్రులు ఎమ్మెల్యేలు అధికారులు సేవా కార్యక్రమాలు చేస్తుంటే బెంగుళూరు ప్యాలెస్‌లో ఉన్న జగన్ వాళ్ల అనుచరుడు నేరాలు చేసి జైల్లో ఉంటే అతన్ని పరామర్శించడానికి వెళ్లాడని విమర్శించారు.

### అత్యున్నత వైద్యాన్ని పేదలకు అందించాలనే

# రెడ్ క్రాస్ సొసైటీ ఆసుపత్రికి శ్రీకారం

- రెడ్‌క్రాస్ సొసైటీకి సంబంధించిన నిర్మాణాలు త్వరలోనే పూర్తి చేస్తాం
- వైద్యఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్, బిసి సంక్షేమశాఖామంత్రి సవితమ్మ
- రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ జిఎం శేఖర్ పట్టుదలే ఆసుపత్రి నిర్మాణానికి నాంది



మంత్రులకు స్వాగతం పలుకుతున్న రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జిఎం శేఖర్



స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రులు, బిజెపి జిల్లా అధ్యక్షులు

**గోరంట్ల, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**

సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం పాలసముద్రం సమీపంలో నాసన్ కంపెనీకి ఎదురుగా వున్న భూమిని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్, బిసి సంక్షేమశాఖామంత్రి సవితమ్మలు పరిశీలించారు. రెడ్‌క్రాస్ సొసైటీకి కేటాయించి నిర్మాణానికి సంబంధించి మంత్రులు పలు సూచనలు, సలహాలను చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ త్వరగా చర్యలు చేపట్టి సకాలంలో నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. బ్లడ్ బ్యాంకు, డయాలసిస్, క్యానన్సర్ టెస్టింగ్‌కు సంబంధించి సదుపాయాలు తీసుకొచ్చి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. పెనుకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో వున్న పిహెచ్‌సిలకు మెరుగైన సదుపాయాలు, నూతన భవనాలు చేపట్టాలని, మరింత సిబ్బందిని నియమించి వైద్య సేవలు ప్రజలకు మరింత మెరుగుపరచాలని మంత్రి సత్యకుమార్‌యాదవ్‌కు మంత్రి సవితమ్మ, నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సత్యసాయి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప, బిజెపి జిల్లా అధ్యక్షులు, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ జిఎం శేఖర్, మండల కన్వీనర్ సోమశేఖర్, జిల్లా కార్యదర్శి నరసింహప్ప, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, బాలకృష్ణచౌదరి, నరేష్‌కుమార్, నిమ్మల శ్రీధర్, ఉత్తమరెడ్డి, సుబ్బారెడ్డి, జిఎం సురేష్, బెళ్లాలచెరువు చంద్ర, మనోహర, అశోక్, రుషభ, బిజెపి మండల అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, పూల గంగాధర్, బొట్టు శ్రీనివాసులు, జనసేన మండల అధ్యక్షులు సంతోష్, సురేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వాహనదారుల సౌకర్యార్థం

# కదిరిలో ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు



ఆర్టిఓ శాఖ ఆవరణలో మొక్కలు నాటుతున్న మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న రవాణా శాఖ మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి

**కదిరి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**

వాహన దారుల సౌకర్యార్థం కోసం కదిరిలో ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మన్నిపల్లి రాం ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మొట్టమొదటి సారిగా కదిరిలో ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయం ఏర్పాటు అయిన సందర్భంగా కార్యాలయాన్ని మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. గత జగన్ ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం తప్పా ప్రజా ప్రయోజనాల కోసం ఏనాడూ పాటు పడలేదన్నారు. కదిరి ప్రాంతంలోని వివిధ మండలాల ప్రజలు గతంలో హిందూపురం ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయానికి వాహనాలకు సంబంధించి వెళ్లే వారని వాహనదారులు ఇబ్బంది పడకుండా తమ ప్రభుత్వ హయాంలో కదిరిలో రీజనల్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసును ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడ పని చేస్తున్న ఆర్టిఓ, ఎంవిఐ, ఎఎంవిఐలు వాహన దారులకు మంచి సేవలను అందించి రాష్ట్రంలోనే కదిరి ఆర్టిఓ కార్యాలయానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అధికారులకు సూచించారు. కదిరి ప్రాంతీయ రవాణా కార్యాలయ పరిధిలో 8 మండలాలు వస్తాయి, వాటి వివరాలను సత్యసాయి జిల్లా రవాణా శాఖ అధికారి కరుణాసాగర్‌రెడ్డి, స్థానిక మోటారు వాహనాల అధికారి ఎంవిఐ వర ప్రసాద్‌కి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి కార్యాలయ వరణంలో రవాణా శాఖ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్ దివస్

- స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాల్లో అందరూ భాగస్వామ్యం కావాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**



జాతిపిత మహాత్మాగాంధీ జయంతి రోజైన అక్టోబర్ 2న వారికి నివాలులు అర్పిస్తూ ఆరోజు స్వచ్ఛభారత్ దివస్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టరనవినోద్‌కుమార్ తెలిపారు. ఇందుకు 15 రోజులు ముందు నుండి స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంను 2017 నుండి నిర్వహిస్తున్నామన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. స్వచ్ఛతా హీ సేవ 2024 కార్యక్రమాలు మన జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ఈ నెల 17 నుండి అక్టోబర్ 1 వరకు రోజువారి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో స్వచ్ఛత ప్రతిజ్ఞ, మానవహారం, స్వచ్ఛతా పరుగు, సైకిల్ పరుగు, మారథాన్, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛత, అమ్మ పేరుతో ఒక మొక్క నాటడం, చెత్త దిబ్బలు లేకుండా చేసి చూడచక్కని ప్రదేశంగా చేయడం, మొక్కలు నాటడం, సెల్ఫీ పాయింట్‌గా మార్చడం, చెత్తతో బొమ్మలు తయారు చేయడం, తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. కావునా ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువతీ యువకులు స్వచ్ఛంధ సంస్థలు, సీనియర్ సిటిజన్స్, పారిశ్రామిక వేత్తలు, వ్యాపార సంస్థలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ 15 రోజుల్లో మన గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా చేసి దేశ స్థాయిలో గుర్తింపు, అవార్డుల తీసుకుని రావడంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగస్తులు కలిసి కట్టుగా పాల్గొనాలని ఆయన తెలియచేశారు.
















## మంత్రులను కలిసిన పరిగి వేణుగోపాలరావు



మంత్రి సత్యకుమార్‌కు భగవద్గీత అందచేస్తున్న పరిగి వేణుగోపాల్‌రావు

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్, బిసి సంక్షేమశాఖామంత్రి సవితమ్మను ఆదివారం బిజెపి నాయకులు, దివ్య ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రులకు భగవద్గీతలను అందచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సత్యసాయి జిల్లా అధ్యక్షులు శేఖర్ వున్నారు.

## ముగిసిన వినాయక నిమజ్జనం

హిందూపురం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త



గరిడి గణపతి నిమజ్జనం నిర్వహిస్తున్న దృశ్యం

హిందూపురం పట్టణంలో వినాయక నిమజ్జనం వేడుకలు మూడవ రోజు ఆదివారంతో ముగిశాయి. తెల్లవారుజామున బాపూజీనగర్ వినాయకుని నిమజ్జనం, గరిడి వినాయకుని నిమజ్జనం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూపురం ఒకటవ పట్టణ సిఐ రాజగోపాల్‌నాయుడు మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిమజ్జనం వేడుకలు ప్రశాంత వాతావరణంలో ముగిసినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వేడుకలు చేపట్టడం పట్ల డిఎస్‌పి, పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్‌పి రత్న అభినందించారు.

## సరస్వతీ విద్యామందిరంలో ఆటల పోటీలు



ఆటల పోటీ నిర్వహిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

విద్యారణ్య ఆవాస విద్యాలయం నింకంపల్లి రోడ్డులో వున్న సరస్వతీ విద్యామందిరం పాఠశాలలో 8 పాఠశాలల ప్రబంధకారిణి సభ్యులకు ఆచార్యులకు ఆదివారం ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యారణ్య అవాస విద్యాలయ సభ్యులు విశ్రాంత పట్టు పరిశ్రమ అధికారి శంకరప్ప ఏడు పదుల వయసులో కూడా విజేతగా నిలిచారు. త్రోబాల్ ప్రథమ, నడకలో ద్వితీయ స్థానాల్లో నిలిచి విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి క్రీడలపై ఆసక్తి చూపాలన్నారు. జీవితంలో రాణించాలంటే విద్యతో పాటు క్రీడలపై విద్యార్థులు ఆసక్తి చూపాలన్నారు. విజేత శంకరప్ప మాట్లాడుతూ ఆటలు వ్యాయామం వల్ల ఆరోగ్యవంతమైన జీవితంతో ఉల్లాసంగా వుండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జయప్రకాష్‌కరే రమేష్, బదిరినాథ్, పాఠశాల ప్రధానాచార్యులు సుబ్రమణ్యం, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో జడ్జిలుగా రుక్మిణి, కళావతి, అన్నపూర్ణ, మంజుల వ్యవహరించారు.

## విశ్రాంత జర్నలిస్టుకు అరుదైన అవార్డు

తాడిమర్రి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త



సన్మానం చేస్తున్న దృశ్యం

తాడిమర్రి జర్నలిస్టుగా పని చేసి విశ్రాంత విలేకరిగా కొనసాగుతున్న నీరుగంటి వెంకటేష్‌కు అరుదైన గౌరవం దక్కింది. బెంగుళూరుకు చెందిన సోమలరాజు ఫౌండేషన్ అనే సంస్థ విలేకరిగా సేవలు అందించి, వివిధ రంగాల్లో గుర్తింపు పొందిన వారికి అవార్డును అందజేసి, సన్మానం చేసి గౌరవించింది. బెంగుళూరుకు చెందిన సోమలరాజు ఫౌండేషన్ వారు పత్రికా రంగంలో రక్తదాన శిబిరాలు, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు తదితర 10 రంగాలకు చెందిన వారిని బెంగుళూరుకు పిలిపించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రెసిడెంట్ శివరాజు, వైస్ ప్రెసిడెంట్ తదితర సభ్యులు మాట్లాడుతూ.. క్యాన్సర్‌తో బాధపడుతున్న ఎవరైనా పేషంట్లు ఉంటే తమ సంస్థను సంప్రదిస్తే వారికి ఉచిత వైద్యం చేయిస్తామని తెలిపారు. ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక తదితర ప్రాంతాలకు చెందిన దాదాపు 250 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత వెంకటేష్ మాట్లాడుతూ.. తాను 30 సంవత్సరాలుగా విలేకరిగా పని చేస్తూ పని చేసి గ్ర మీణ ప్రాంతాల్లోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గాలను చూపారన్నారు. తమ లాంటి వారిని ఇటువంటి సంస్థలు గుర్తించి సన్మానించడం చాలా అరుదైన సంఘటన అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సేవా కార్యక్రమాలను నిర్వహించడం హర్షనీయమన్నారు. పత్రికా రంగంలో ఎప్పుడైనా గుర్తింపు ఉంటే ఇలాంటి గౌరవం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## అన్నప్రసాదానికి విరాళం



నితిన్‌కుమార్ కుటుంబసభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

లేపాక్షి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి దేవాలయంలో భక్తులకు అన్నప్రసాద వితరణకు బెంగుళూరుకు చెందిన ఫోర్టిస్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నితిన్‌కుమార్ కుటుంబసభ్యులు ఆదివారం 20,001 రూపాయల విరాళాన్ని అన్నదాన కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారిని అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి పూజలో గుండుమల

అగళి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అగళి మండలంలో పురాతనమైన ఆంజనేయస్వామి దేవాలయానికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. రావుడి ఆంజనేయస్వామి అంటే చుట్టుపక్కల ఉన్న భక్తులకు ఎంతో ఇష్టమైన దేవుడు. గుండుమల తిప్పేస్వామి సైతం ఆంజనేయస్వామి భక్తుడు కావడంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు మహా మంగళ హారతి అనంతరం శాలువాతో సన్మానించారు.



ఆంజనేయ స్వామి పూజల్లో గుండుమల

## కళకు ప్రాణం పోసే వాళ్లే కళాకారులు

- గోరంట్ల సాహితీ సాంస్కృతిక వేదికఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం
- హాజరైన కళాకోవిధులకు ఘనసన్మానం



సమ్మేళనానికి హాజరైన కళాకోవిధులు

గోరంట్ల, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

స్థానిక ఎస్‌పివిఎం డిగ్రీ కళాశాలలో గోరంట్ల సాహితీ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో కవులు, కళాకారులు, రచయితలు, సినీరంగ ప్రముఖులు, వివిధ రంగాల ప్రముఖులు సాహితీ సాంస్కృతిక ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. తెలుగుభాషను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. తెలుగుభాష గొప్పతనాన్ని, తెలుగుభాష ప్రాశస్త్యాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమానికి టీచర్ సుధాకర్‌రెడ్డి అధ్యక్షత వహించగా టీచర్ దేవాంగం జగదీష్, రచయిత నరెద్దుల రాజారెడ్డి, హెమ్మనూరు విజయశ్రీ, కళాశాల ప్రిన్సిపాల్ భక్తవత్సలం ఆధ్వర్యంలో మన ప్రాంత కరువులు, రచయితలు, కళాకారులు, సినీ రంగప్రముఖులు, వివిధ రంగాల వారిని ఆహ్వానించి కార్యక్రమాన్ని నిర్వహించి వారికి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రచయితలు కల్లూరు రాఘవేంద్రరావు, శొంఠి జయప్రకాష్, కళాశాల కరస్పాండెంట్ పెద్దరాసు సుబ్రమణ్యం, కోగిర జయచంద్రారెడ్డి, చరిత్రకారుడు మైనాస్వామి, సినీ నిర్మాత జిఎం సురేష్, ఖగేంద్ర, సుబామహి, దేవరాజుస్వామి, పోతుల రామకృష్ణారెడ్డి, మెంబర్ నాగరాజు, వట్టి వెంకటరమణ, టీచర్ నాగభూషణం, సూర్యనారాయణరెడ్డి, కృష్ణప్రసాద్, ల్యాబ్ రామకృష్ణరెడ్డి, కలగేరి వెంకటరెడ్డి, నాగసేనారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, అధ్యాపకులు కవిత, రఘునాథరెడ్డి, బాలమోహన్, గోరంట్లకు చెందిన అనేక మంది ఉపాధ్యాయులు, ప్రజలు, పుర ప్రముఖులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వివిధ శుభ కార్యాలకు హాజరైన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు



వివాహ వేడుకల్లో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

అగళి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మడకశిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి శుభకార్యాల్లో పాల్గొన్నారు. కరిదాసనపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు రవికుమార్ చెల్లెలి వివాహానికి హాజరై వధువరులను ఆశీర్వదించారు. అదే విధంగా అల్లికెర వీరేంద్ర నిర్మించిన నూతన గృహ ప్రవేశానికి హాజరయ్యారు. దీంతోపాటు రావుడి ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమరాపురం, మడకశిర, శిర తదితర ప్రాంతాల్లో శుభ కార్యాలకు హాజరయ్యారు. ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామి ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. జడ్పిటిసి ఉమేష్, ప్రధాన కార్యదర్శి జయప్ప, శ్రీనివాస్, నాయకులు నరసింహప్ప, బసవరాజు, నరసింహమూర్తి, తిప్పేస్వామి, కరియన్న తదితరులు హాజరయ్యారు.

## గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి



కమిటీ సభ్యులకు పలు సూచనలు అందిస్తున్న అప్‌గ్రేడ్ సిఐ రామారావు

మడకశిర టౌన్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

మడకశిర పట్టణంలో నిర్వహించే గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని సిఐ రామారావు తెలియజేశారు. ఆ దివారం పట్టణంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో గణేష్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి నిమజ్జనంపై పలు సూచనలు, సలహాలు తెలియజేశ్శారు. ఏ మాత్రం పట్టణంలో అసాంఘీక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే గణేష్ మండపంలోని ఆ కమిటీ సభ్యులే బాధ్యులుగా ఉంటారని ఆయన గుర్తు చేశారు. గణేష్ కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు. చెరువు, కుంటలు దగ్గర గణేష్ నిమజ్జన సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ, బ్రహ్మానందరెడ్డి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ భారత్ ఫౌండేషన్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

అగళి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గం గ్రీన్ భారత్ ఫౌండేషన్ అధ్యక్షులు కోడిపల్లి కామరాజు జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన అగళిలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. స్నేహితులు, యువత కలిసి కేక్ కట్ చేశారు. స్వీట్లను పంపిణీ చేశారు. అతని జన్మదినం సందర్భంగా మొక్కలను నాటారు. ఎప్పుడూ సామాజిక సేవలో ముందుండే కామరాజు జన్మదిన వేడుకలను మరిన్ని జరుపుకోవాలని మిత్రులు ఆకాంక్షించారు.

## మహిళ అదృశ్యం - కేసు నమోదు



శాంతల (ఫైల్‌ఫోటో)

రామగిరి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

అమరాపురం గ్రామ నివాసి శాంతల అనే మహిళ రామగిరి అగ్రికల్చర్ కాలేజీలో బిఎస్సి అగ్రికల్చర్ చదువుతోంది. ఈమె 24-7-2024వ తేది సర్టిఫికెట్స్ తెచ్చుకుంటానని అమరాపురం నుంచి రామగిరి వచ్చి రామగిరి అగ్రికల్చర్ కాలేజీలో హాజరై ఆ తర్వాత కనిపించకుండా పోయింది అని శాంతల భర్త ఫిర్యాది మేరకు కేసు నమోదు చేసిన రామగిరి సబ్ ఇన్స్‌పెక్టర్ జి.సుధాకర్ యాదవ్ తెలిపారు.

## 17న పుట్టపర్తిలో జాబ్‌మేళా

పుట్టపర్తిటౌన్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

పుట్టపర్తిలోని టిడిపి కార్యాలయం నందు ఈ నెల 17వ తేదిన మెగా జబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలియజేశారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిత్తూరు, తిరుపతి నందు అమర రాజగ్రూప్ ఆఫ్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని, తాము ఆ కంపెనీ వారితో సంప్రదించగా, కంపెనీవారు ముందుకు వచ్చారన్నారు. నియోజవర్గంలోని నిరుద్యోగ యువతీయువకులు ఈ నెల 17వ తేదిన ఉదయం 10 గంటలకు ఈ ఉద్యోగ మేళాలో పాల్గొనవచ్చన్నారు. 10వ తరగతి, ఇంటర్, ఐటిఐలో పాస్‌లేదా ఫేయిల్ అయిన వారు ఉద్యోగ అర్హత ధృవపత్రాలను, ఆధార్ ఫోటోలతో హాజరు కావాలని,ఇంటర్వ్యూకు హాజరయ్యే వారికి టిడిపి కార్యాలయం నందే భోజన సదుపాయం కల్పించడం జరుగుతుందని ఆమె తెలియజేశారు.

## వక్ఫ్‌బోర్డు చట్టసవరణ విషయంలో ముస్లిం మైనార్టీలకు మద్దతు ఇవ్వండి

- హిందూపురం ఎంపి బికె పార్థసారధిని కలిసిన గోరంట్ల మైనార్టీ నాయకులు



ఎంపికి వినతిపత్రం అందచేస్తున్న ముస్లిం నేతలు

గోరంట్ల, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

అనంతపురం పట్టణంలోని బికె స్వగృహంలో హిందూపురం ఎంపి బికె పార్థసారధిని గోరంట్ల ముస్లిం మైనార్టీ నాయకులు కలిసి వక్ఫ్‌బోర్డు చట్ట సవరణ విషయంలో ముస్లిం మైనార్టీలకు న్యాయం జరిగేలా మద్దతు ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు. అదేవిధంగా అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు సామాజిక సేవకుడు ఉమర్‌ఖాన్ ఇండియన్ ముస్లిం మైనార్టీ డెవలప్‌మెంట్ మహబూబ్‌బాష, గోరంట్ల మైనార్టీ నాయకులు ఉమర్‌ఖాన్, డీలర్ అజ్మతుల్లాలు ముస్లింలకు న్యాయం జరుగుతుందని వివరించారు. అనంతరం ఎంపి బికె పార్థసారధి మాట్లాడుతూ ఖచ్చితంగా తెలుగుదేశం ప్రభుత్వం ముస్లింల మనోభావాలను గౌరవిస్తుందని ముస్లింలకు బాసటగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. అలాగే ప్రస్తుతం ప్రభుత్వ ఆదీనంలో వున్న వక్ఫ్‌బోర్డు కింద ఆస్తులున్నాయన్నారు. ఈ ఆస్తుల వల్ల ముస్లింలు ఆధ్యాత్మిక అభివృద్ధితో పాటు ఆర్థికంగా ఎదగడానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ చట్ట సవరణ విషయంలో ముస్లింలకు బాసటగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు, ముస్లిం నాయకులు, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఉస్మాన్‌ఖాన్, అమానుల్లా, రఫీక్, సద్దాం, ముజాహిద్, షఫీ, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులను సన్మానించిన చంద్ర



మంత్రులకు పుష్పగుచ్ఛం అందచేస్తున్న టిడిపి నేత చంద్ర

గోరంట్ల, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

మండలంలోని పాలసముద్రం సమీపంలోని రెడ్‌క్రాస్ సొసైటీ భూములను పరిశీలించడానికి వచ్చిన రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్, బిసి సంక్షేమశాఖామంత్రి సవితమ్మలకు తెలుగుదేశం పార్టీ బోయ కార్పోరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ బెల్లాలచెరువు చంద్ర ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాలు అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు.

## ర్యాలీ శాంతియుతంగా నిర్వహించుకోవాలి



ముస్లిం మతపెద్దలతో మాట్లాడుతున్న సిఐ శేఖర్

గోరంట్ల, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

గోరంట్ల పట్టణంలో సోమవారం నిర్వహించబోయే మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకుని ముస్లింలు చేపట్టబోయే ర్యాలీని శాంతియుతంగా నిర్వహించుకోవాలని ముస్లిం పెద్దలకు గోరంట్ల సిఐ శేఖర్ సూచించారు. ఈ సందర్భంగా స్థానికన పోలీసుస్టేషన్ వద్ద ఆదివారం ముస్లిం మతపెద్దలతో సిఐ శేఖర్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ర్యాలీపై వారికి పలు సూచనలు తెలియచేశారు.

## వినాయకుని సన్నిధిలో ముగ్గుల పోటీలు

అమరాపురం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త



విశేషపూజలు అందుకుంటున్న వినాయకుడు

అమరాపురం మండలం కాచికుంట గ్రామంలో శ్రీవినాయక గెళెయరా బళగ యువకుల ఆధ్వర్యంలో 13వ వార్షికోత్సవం సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో పోటీలో పాల్గొని ముగ్గులు వేశారు. ఇందులో మొదటి విజేతగా నిలిచిన లక్ష్మీ, లలిత, రెండవ విజేతగా నళిని, నాగలక్ష్మి, మూడవ విజేతగా సింధు, కల్పన నిలిచారు. ఈ సందర్భంగా నిర్వాహకులు విజేతలకు బహుమతులు అందచేశారు. ముందుగా వినాయకునికి విశేష పూజలు నిర్వహించి అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల నడుమ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## ఘనంగా సిహెచ్ నరసప్ప 4వ వర్ధంతి



సిహెచ్ నరసప్ప చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

కంబదూరు, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు దివంగత సిహెచ్ నర్సప్ప 4వ వర్ధంతిని కంబదూరు మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం వైసిపి మహిళా నేత మాజీ మంత్రి లక్ష్మిదేవమ్మ కోడలు చందన శివాజీ, వైసీపీ నాయకులు, కుటుంబ సభ్యులతో కలిసి సిహెచ్ నరసప్ప చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. వైఎస్ఆర్‌సిపికి కీ.శే.నరసప్ప అందించిన సేవలను కొనియాడారు. ఆయన ర ఆజకీయ జీవితంలో బడుగు బలహీన వర్గాలకు చేసిన సహాయ సహకారాలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మల్లేష్, సోమశేఖర్, డాక్టర్ బొమ్మయ్య, మల్లికార్జున, రవి, జల్లిపల్లి తిమ్మరాజు, అనిల్, కుటుంబ సభ్యులు రామస్వామి, అశోక్, ఆనంద్, రాజు, ప్రతాప్, నాగరాజు, నరేష్, సత్య ప్రకాష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

- రవాణా మంత్రికి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వినతి



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

ధర్మవరం ఆర్టీసి డిపో అభివృద్ధితోపాటు ఆర్టిసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రవాణాశాఖ మ ంత్రి రాం ప్రసాద్‌రెడ్డికి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం డిపో నాయకులు మాట్లాడుతూ.. గతంలో ధర్మవరం డిపోలో 85 సర్వీసులు ఉండేవని అయితే చాలా సర్వీసులు రద్దు పరచడం వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేయబోయే మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం పథకమునకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండుటకు డిపో పరిధిలో మరిన్ని కొత్త సర్వీసులను పెంచాలని తెలిపారు. ప్రస్తుత డిపో మేనేజర్ ఇష్టాను సారంగా శిక్షలు అమలు చేయడం వలన ప్రతి ఉద్యోగి తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి స్పందించి.. త్వరలో మీ సమస్యలు పరిష్కరించే దిశగా తాను కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

### నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోషియేషన్ ఆధ్వర్యంలో మంత్రికి వినతిపత్రం : ఎన్ఎంయు

ఎన్ఎంయు ఆధ్వర్యంలో రవాణా శాఖ మంత్రికి వినతిపత్రాన్ని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోషియేషన్ వారు అందజేశ్శారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. పల్లె వెలుగు సర్వీసులను తిరిగి పునరుద్ధరించాలని, ధర్మవరం నుంచి విజయవాడ, నెల్లూరు, ఒంగోలు సర్వీసులు కేటాయించాలని, పుట్టపర్తి జిల్లాకు సంబంధించిన ఆరు డిపోలకు హిందూపురంలో ఆసుపత్రి ఉన్నదని, ఉద్యోగులు అక్కడికి వెళ్లి వైద్య చికిత్సలు పొందాలంటే తీవ్ర ఇబ్బందిగా ఉందన్నారు. మంత్రి స్పందిస్తూ.. త్వరలో మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయూ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వేశ్వరయ్య జన్మదిన వేడుకలు



ఇంజనీర్లను సన్మానిస్తున్న దృశ్యం

ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

పట్టణంలోని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్‌డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్ట్రాటెక్ సిమెంట్ వారి సహాయ సహకారంతో కలిసి జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా జేఎన్‌టియు కాలేజీ ప్రొఫెసర్ హేమచంద్రారెడ్డి హాజరై మాట్లాడారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశానికి చేసిన సేవలను గురించి వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నరేంద్రర్‌రెడ్డి, రోటరీ సభ్యులు, ఇన్నర్ వీల్ సభ్యులు, పట్టణ ఇంజనీర్లు, రోటరీ సెక్రెటరీ నాగభూషణం, కోశాధికారి సుదర్శన్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగి మృతి

ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త



నాగేంద్ర (ఫైల్‌ఫోటో)

ధర్మవరం మున్సిపాలిటీలో ఎన్ఎంఆర్ వర్కర్‌గా విధులు నిర్వర్తిస్తున్న నాగేంద్ర ఆదివారం మృతి చెందడం జరిగిందని కుటుంబాన్ని ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు ఆదుకోవాలని మున్సిపల్ వర్కర్ యూనియన్ సంఘం నాయకులు బాబు, సిఐటియు మండల కన్వీనర్ జేవి రమణ కోరారు. మృతి చెందిన కుటుంబానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సంతాపాన్ని తెలియజేశ్శారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. మృతి చెందిన నాగేంద్ర ఎన్ ఎంఆర్ వర్కర్‌గా పని చేస్తూ అనుకోకుండా అనారోగ్యానికి గురి అయ్యి కర్నూలు ఆసుపత్రిలో మృతి చెందడం జరిగిందని తెలిపారు. మృతిచెందిన నాగేంద్రకు భార్యతోపాటు ముగ్గురు పిల్లలు ఉన్నారని పెద్దదిక్కు చనిపోవడంతో వారి కుటుంబం అనేక రకాలుగా ఇబ్బందులకు గురి కాకుండా మంత్రి సత్యకుమార్ యాదవ్‌తోపాటు మున్సిపల్ అధికారులు ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ నాయకులు లక్ష్మి ఓబులేసు, చెన్నకేశవ, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన మందల రవిచంద్ర



రవిచంద్రకు పార్టీ కండువ కప్పుతున్నబిజెపి నాయకులు

కొత్తచెరువు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

మండల పరిధిలోని మైలసముద్రం గ్రామానికి చెందిన మందల రవీంద్ర ఆదివారం బిజెపి పార్టీలోకి చేరారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితుడై తాను బిజెపిలో చేరినట్లు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ కల్లుగీత ఫెడరేషన్ కన్వీనర్, కొత్తచెరువు మండల పార్టీ ఇన్‌చార్జ్ హరికృష్ణగౌడ్ ఆధ్వర్యంలో పార్టీలోకి చేరినట్లు తెలియజేశారు.

## అమరాపురంలో నిమజ్జనానికి గణపయ్య

అమరాపురం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త



వినాయకున్ని ఊరేగిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం పాత ఎస్‌సి కాలనీలో శ్రీవినాయక పాత ఎస్‌సి కాలనీ బాయ్స్ ఆధ్వర్యంలో వినాయకుని నిమజ్జన వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. ఈ వేడుకల సందర్భంగా స్వామివారిని ట్రాక్టర్‌లో వుంచి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో వీధుల్లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నడుమ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ఓబులేసు, మూర్తి, సిద్ధార్థ, నవీన్, తదితరుల సమక్షంలో వినాయకుని నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

03ATP15_03ATP15.qxd 15-09-2024 PM 11:35 Page 1



# జిల్లా బిసి సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడుగా భాస్కర్ బాబు

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

జిల్లా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్‌రావు నిర్ణయం మేరకు జిల్లాలోని అన్ని కుల సంఘాల నాయకుల సమక్షంలో భాస్కర్‌బాబు ను బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేశారు. ఆదివారం నగరంలోని 2వ రోడ్డులో నివాసం ఉంటున్న న్యాయ వాది గురు ప్రసాద్ స్వ గృహంలో నూతన అధ్యక్షులు భాస్కర్‌బాబు విలేకరుల సమావేశం ఏర్పా టు చేసి తన నియామక వివరాలను వెల్లడించి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఆర్ నాగభూషణం చేతుల మీదుగా భాస్కర్‌బాబు నియామక పత్రాన్ని అందు కున్నారు. ఈ సందర్భంగా భాస్కర్‌బాబు మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్ రావు, రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్, సీనియర్ నాయకులు ఎస్ఆర్ నాగభూషణం, యువనేత బిసి రమేష్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలియ జేశారు. జిల్లా అధ్యక్షులుగా ఎంపిక చేయడం పట్ల తనపై మరింత భారం పెరిగిందన్నారు. బిసి హక్కుల కోసం పెద్దల సలహాలు, సూచనలతో అందరి నీ కలుపుకుని పోరాటం చేసా మన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మి నారాయ ణ, రాయలసీమ అధ్యక్షులు న్యాయవాది చంద్రాచర్ల హరి, రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు అనిల్ కుమార్, ఈడిగ సంఘం అ ధ్యక్షులు రామ్మోహన్‌గౌడ్, చిన్నరా యుడు గౌడ్, భాస్కర్ గౌడ్, స్వరూ ప్‌బాబు, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు విష్ణు వర్ధన్ గౌడ్, కరణ్, సగర నవీన్, విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ గౌడ్, బాలాచారి, ప్రకాష్ ఆచారి, ముష్టూరు శ్రీనివాస్ ఆచారి, రమేష్ ఆచారి, పిన్నదరి రమ ణ, సంఘం నాయకులు బోయ మనోజ్, రఘు, బెస్త వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



నూతన అధ్యక్షులు భాస్కర్‌బాబుని సన్మానిస్తున్న దృశ్యం

# మానవ హక్కులను కాపాడటంలో రక్తదానం కీలక పాత్ర
## - మానవత సలీమ్ మాలిక్

అనంతపురం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక పాత ఊరు అనంతపురం మాల్దార్ వీధిలో ఆదివారంన మహ్మద్ ప్రవక్త (ఆసం) జన్మదిన సందర్భంగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయ వంతమైంది. మహ్మద్ ప్రవక్త చూపిన మానవీయ మార్గం ప్రపంచ ఆలోచన తీరే మార్చేసింది అనేది చారిత్రక సత్యం. నీకోసం నువ్వేమి కోరుతావో ఇతరుల కోసం అదే కోరమన్నావు తమ్ముడు, తనవాడైనా ధర్మం పలకమ న్నావు అలా అంధకారంలో ఉన్న మానవజాతిని వెలుగుతో నింపిన మహో న్నతుడు మహ్మద్ ప్రవక్త(ఆసం), ప్రతి ఏటా జన్మదిన సందర్భంగా మీలాద్ నబి పండుగ పర్వదినాన అనంతపురం నగరంలో స్వచ్ఛంద రక్తదానం చేస్తూ మహ్మద్ ప్రవక్త (ఆసం)కు ఘన నివాలులు అర్పిస్తూ, రక్తదానం మాన వ ప్రాణాలతో పాటు మానవతా విలువల్ని కాపాడుతూ, మత సామర స్యం కోసం రక్తదానం నేటి యువత నినాదంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయ డం అనంతపురం నగరానికి గర్వకారణం అంటూ నగర ప్రముఖులు కొని యాడారు. ఈ కార్యక్రమానికి ప్రారంభానికి ముఖ్య అతిథిగా ముతవల్లిలా సం ఘం రాష్ట్ర అధ్యక్షులు కె.ఎం.షకీల్ షఫి, విశిష్ట అతిథులుగా మానవత సంస్థ కన్వీనర్ తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి, కన్వీనర్ సలీమ్ మాలిక్ అనంత రెడ్ రడాప్స్ చారిటబుల్ ట్రస్ట్ సర్దార్‌వలి, ఎమ్మెస్ ఆర్గనైజేషన్ కాలేషా, దాదు, మహబూబ్ బాషా, షేక్‌వలి, ఖాజాతోపాటు ఆర్‌డిటి స్పానిష్ బృం దం, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 35 మంది స్వచ్ఛందంగా దానం చేశారు.





శిభిరంలో రక్తదానం చేస్తున్న దృశ్యాలు

# ఇండియా ఏ విజయబేరి





రిఖీ బుయ్ సెంచరీ



ప్రతమ్‌సింగ్ హానర్ బోర్డ్



రిఖీ బువీ హానర్ బోర్డ్



తిలక్ వర్మ హానర్ బోర్డ్

( మొదటి పేజీ తరువాయి )

శ్యాయ్స్ ములాని 89 పరుగులతోపాటు తోలి ఇన్నింగ్స్‌లో ఒక వికెట్,రెండో ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లు తీయడంతో ప్లేయర్ ఆప్ ద మ్యాచ్‌గా ఏన్నికయ్యారు.ఇండియా సీ,బీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రా గా ముగిసింది.8 వికెట్లతో పాటు 38 పరుగులు సాధించిన అన్సుల్ కాంబోజ్ ప్లేయర్ ఆప్ ద మ్యాచ్‌గా ఏన్నికయ్యారు.ప్లేయర్ ఆప్ ద మ్యాచ్‌గా ఏన్నికైన వారికి అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ప్రకాష్‌రెడ్డి,చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్ కుమార్ అవార్డులను అందజేశారు.

**సెంచరీతో కదం తొక్కిన రిఖీ బుయ్ :**

428 పరుగుల విజయ లక్ష్యంతో బరిలో దిగిన ఇండియా డీ జట్టు ఓవర్ నైట్ స్కోర్ 62/1 తో ప్రారంభించింది.యస్ దుబే,రిఖీ బుయ్‌లు నెమ్మదిగా పరుగులు రాబట్టే ప్రయత్నం చేశారు.యస్ దుబే 94 బంతుల్లో 5 ఫోర్ల సహాయంతో 37 పరుగులు చేసి రనౌట్ అయ్యాడు.రెండో డౌన్‌లో వచ్చిన పడికల్ కేవలం ఒక పరుగు చేసి శ్యామ్ ములనీ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు.ఈతశలో కెప్టెన్ శ్రేయస్ అయ్యార్ రిఖీ బయ్‌లు జత కలిశారు.వీరుద్దరు అవకాశం దోరికినప్పుడల్లా బౌండరీలు కోట్టారు.రాఖ్ను బుయ్ 195 బంతులు ఏదురుకోని 14 ఫోర్లు,3 భారి సిక్సర్ల సహాయంతో 113 పరుగులు చేశారు.శ్రేయస్ అయ్యార్ 8 ఫోర్ల సహాయంతో 41 పరుగులు చేశాడు.శ్రేయస్ అవుట్ అయ్యాక వికేట్ కీపర్ సంజు శామ్‌సన్,రిఖీ బుయ్‌లు కాసేపు అలరించారు.45 బంతుల్లో 3 ఫోర్లు,3 సిక్సర్లతో 40 పరుగులు చేశారు.ఒక వైపు వికెట్లు పడుతున్నా రిఖీ బయ్ దూకుడు తగ్గలేదు.చూడచక్కని షాట్లతో అందరిని అలరించాడు.దుకుడుగా అడుతున్న రిఖీ బుయ్‌ని తనుష్ కోటియన్ అవుట్ చేశాడు.సౌరబ్ కుమార్ 22,అర్షిత్ రాణా 24 పరుగులు చేశారు.ఇండియా ఏ బౌలర్లు శామ్స్ ములనీ 3,తనుస్ కోటియన్ 4,రియాన్ పరాగ్,కలీల్ అహ్మద్ చేరో వికెట్ తీసుకున్నాడు.

**ఇండియా సీ,బీ మ్యాచ్ డ్రా:**

ఓవర్ నైట్ స్కోర్ 309/7 తో ప్రారంభించిన ఇండియా బీ జట్టు తోలి ఇన్నింగ్స్‌లో 108 ఓవర్లలో 332 పరుగులకు అలౌట్ అయ్యింది.దీంతో ఇండియా సీ జట్టు 193 పరుగుల అధిక్యక లభించింది.ఇండియా బీ జట్టు అభిమన్యు ఈశ్వరన్ 286 బంతుల్లో 187 పరుగులు(14 ఫోర్లు,సిక్సర్లు) చేశాడు.ఇండియా సీ బౌలర్ అన్సుల్ కంబోజ్ 27.5 ఓవర్లలో 69 పరుగులు ఇచ్చి 8 వికెట్లు పడగోట్టాడు.విజయ్ కుమార్ వైశాక్,మయాంక్ మార్కాండే చేరో వికెట్ తీసుకున్నారు.అనంతరం ఇండియా సీ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 128/4 పరుగుల వద్ద డిక్లెర్ చేసింది.జట్టులో కెప్టెన్ రుతురాజ్ గైక్వార్డ్ 93 బంతుల్లో 8 ఫోర్లు,సిక్సర్ సహాయంతో 62 పరుగులు చేశాడు.కజిత్ పతిదార్ 84 బంతుల్లో 5 ఫోర్ల సహాయంతో 42 పరుగులు చేశాడు.ఇండియా బీ బౌలర్లు రాహుల్ చాహర్ 2,ముకేష్ కుమార్,ముషిర్ ఖాన్ చేరో వికెట్ తీసుకున్నారు.

# అసమానతలు తొలగితేనే సమగ్రాభివృద్ధి
## - జెవివి వార్షిక మహాసభలో ఎంఎల్‌సి లక్ష్మణరావు

అనంతపురం ఓల్డ్‌టౌన్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

ప్రాంతీయ అసమానతలు తొలగితేనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమని ఎంఎల్‌సి లక్ష్మణరావు పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని జిఆర్ ఫంక్షన్‌హాల్‌లో రెండు రోజుల పాటు జరుగుతున్న జెవివి వార్షిక మహాసభ రెండవ రోజు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కొన్ని పరిశీలనలు అనే అంశంపై సద స్సు జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్‌సి లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభు త్వాల లెక్కల ప్రకారం అభివృద్ధి అంటే జెడిపి, తలసరి ఆదాయం వంటి ఆర్థికరమైన అంశాలేనన్నారు. నిజంగా అభివృద్ధి అంటే అది కాదని మానవ వనరుల అభివృద్ధి, సుస్థిర అభివృద్ధి సమ్మిళిత అభివృద్ధి అని పేర్కొన్నారు. అందరికి విద్య, వైద్యం, ఉపాధి లభించినప్పుడే నిజమైన అభి వృద్ధి అవుతుందన్నారు. ఏపి అంటే అమరావతి, పోలవరం అని మాత్రమే ముఖ్య మంత్రి నారా చంద్ర బాబునాయుడు చెబుతున్నారని ఇవి మాత్రమే కాదని రాష్ట్రంలో ఉత్తరాంధ్ర రాయలసీమ వెనుకబడిన వున్నాయని గుర్తు చేశారు. అభివృద్ధి చెందాయని చెప్పుకునే గుంటూరు, కృష్ణా జిల్లాల్లో కొన్ని ప్రాంతాలు వెనుకబడి వున్నాయన్నారు. ప్రభుత్వాలు ఈ ప్రాంతీయ అసమానతలు తొలగించి సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకున్నప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మన సమాజంలో అశాస్త్రీయమైన భావాలను అనేక ఏళ్లుగా అందరి మెదళ్లలో నాటి వున్నారని వీటిని తొలగి ంచే ప్రయత్నం చేయాలంటే సైన్స్ ప్రచారాన్ని విస్తృతం చేయాలన్నారు. దీనిని అను గుణంగా జెవివి చేపడుతున్న కార్యక్రమాల్లో భాగస్వాములు కావడానికి సిద్ధంగా వుండాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి విఠపు సుబ్రమణ్యం, జెవివి గౌరవ అధ్యక్షులు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి, జెవివి అధ్యక్షులు డాక్టర్ గేయానంద్, ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు, ఉపాధ్యక్షు లు త్రిమూర్తులు, ప్రముఖ కార్డియాలజిస్టు వంశీ కృష్ణ, జిల్లా అధ్యక్షులు వెం కట రామిరెడ్డి, ప్రధాన కార్య దర్శి లక్ష్మినారాయణ, జిల్లా నాయ కులు డాక్టర్ పి.ప్రసూన, గంగేనాయక్, మహమ్మ ద్‌జిలాని, నగర అధ్యక్ష, కార్యదర్శులు రామిరెడ్డి, వీరరాజు, నగర నాయకులు రామకృష్ణ,నప్రసాద్‌ఎరడ్డి, ప్రసాద్, తిప్పేస్వామి, తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న ఎంఎల్‌సి లక్ష్మణరావు

# సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలి
## - జేఏసి సదస్సులో ఎమ్మెల్సీ కెఏఎస్ లక్ష్మణరావు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

సమగ్ర శిక్షా ఉద్యోగులను విద్యాశాఖలో కలిపి వెంటనే రెగ్యులర్ చేయా లని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనం తపు రం సిఐటియు ఆఫీసులో సమగ్ర శిక్షా ఉద్యోగుల హక్కుల సాధన సదస్సులో పాల్గొని ప్రసంగించారు. స్కూల్ కాంప్లెక్స్ రీ ఆర్గనైజేషన్ వ్యవహారంలో ప్రభుత్వం సమగ్రంగా చర్చించిన తర్వాత ముందుకు వెళ్లాలని సూచించారు. సిఆర్‌పిలు ఎవరు ఆందోళన చెందొద్దని పిడిఎస్ ఎమ్మెల్సీలు అండగా ఉంటా రని చెప్పారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర జేఏసి అధ్యక్షులు కాంతారావు మాట్లా డుతూ.. తక్షణమే హెచ్ఆర్ పాలసీ, సమాన పనికి సమాన వేతనం ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశ్యారు. జేఏసీ సభ్యులందరూ ఐకమ త్యంగా ఉండి సమస్యల సాధ నకు కృషి చేయాలని పిలుపు ని చ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసి రాష్ట్ర కమిటీ సభ్యులు రామన్న, జేఏసి రాష్ట్ర నాయకులు ఎ.నాగ రాజు, జేఏసి జిల్లా నాయకులు సురేష్ వర్మ, నాగరాజు, మాధ వ్, శంకరయ్య, నరసింహ మూర్తి, నూర్ మహ్మద్, సిఐటి యు అనంతపురం జిల్లా అధ్యక్షులు నాగమణి, ఉద్యోగులు పాల్గొన్నారు.



జేఏసి సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఏఎస్ లక్ష్మణరావు

# అపుస్మా నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక



కె.సుబ్బారెడ్డి



ఎస్.రవి శంకర్ ప్రసాద్



బి.వి.శ్రీనాథ్

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

నగర శివారుం మాంటిస్సోరి ఎలైట్ పాఠశాలలో ఆదివారం అపుస్మా జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అబ్జర్వర్‌లుగా కర్నూ ల్ నుంచి శ్రీనివాసరెడ్డి,, వాసు దేవయ్య హాజరై నూతన జిల్లా కార్యవ ర్గాన్ని ఎంపిక చేయడం జరిగింది. నూతన జిల్లా అధ్యక్షులుగా కె.సుబ్బారెడ్డి (ఎస్.ఎస్.ఎస్.మోక్షిత్ స్కూల్ కరస్పాండెంట్), ప్రధాన కార్యదర్శిగా ఎస్. రవిశంకర్ ప్రసాద్ (శ్రీ బృహస్పతి ఇ.ఎం.హైస్కూల్ కరస్పాండెంట్), కోశా ధికారిగా బి.వి.శ్రీనాథ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సంద ర్భంగా నూత జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారిలను పూ ర్వపు జిల్లా కార్యవర్గ సభ్యులు, ఇతర పాఠశాలల కరస్పాండెంట్లు ఘన ంగా సన్మా నించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి మాట్లాడుతూ...జిల్లాలోని ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్ల సమస్యలను పరిష్కరించడానికి నిత్యం అందుబాటులో ఉంటా మని, సమస్యలను విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారి స్తామ న్నారు. తమపై నమ్మకంతో ఈ పదవులు ఇచ్చిన అపుస్మా నాయకులు, కరస్పాండెంట్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 400 మంది కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

## 17 నుండి బుక్కరాయసముద్రం మండలం లో స్వచ్ఛత హీసేవ

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండలంలో ఈ నెల 17 నుండి అనంతపురం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల్లో స్వచ్ఛ హీసేవ కార్యక్రం అక్టోబర్ 1వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడిఓ తేజోత్స్న ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ కేంద్ర ప్రభుత్వం యొక్క అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలన్నారు. ప్రంచాయితీల్లో చేపట్టవలసిన కార్యచరణ ప్రణాళి రూపొందించడం జరుగుతున్నారు.నిర్దేశిత షెడ్యూలు ప్రకారం నిర్వహించాలన్నారు.ఇందులో స్వచ్ఛత భాగీదారీ,సంపూర్ణ స్వచ్ఛత,సఫాయి మిత్ర సురక్ష అనే సంశాల పై చర్చించనున్నారు.

## బుక్కరాయసముద్రం లో అండర్ 14,అండర్ 17 క్రీడాపోటీలు

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని అన్ని యాజమాన్యాల పాఠశాల బాల బాలికలకు పాఠశాల క్రీడా సమాఖ్య ఆద్వర్యంలో అండర్ 14,అండర్ 17 విభాగంలో బ్యాడ్మింటన్,చెస్,యోగ,అథ్లెటిక్స్ అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అదికారి నవీద,లింగానాయక్ తెలిపారు, 20వతేదిన కబడ్డీ,ఖోఖో,వాలీబాల్,యోగా,చెస్,సిద్ధరాంపురం ఉన్నత పాఠ శాలో, బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఆర్డీటీ మైదానంలో ఈ నెల 21 నుండి పైన తెలిపిన క్రీడీపోటీలు నిర్వహిస్తున్నట్లు ఉన్నత పాఠశాల ప్రధానోఉపాధ్యాయురాలు నీరజ,మండల స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ శంకర్ తెలిపారు

## అనంతకు అభినందనాలు తెలిపిన ఎంపిటిసి సందీప్ యాదవ్

అనంతపురం రూరల్, సెప్టెంబర్15ప్రభాతవార్త:

అనంత జిల్లా వైసిపి జిల్లా అధ్య క్షులుగా ఎంపికైన అనంత అర్బన్ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామి ఒడ్డిని అనంత రూరల్ మండలం పాపంపేట ఎం పిటిసి సందీప్ యా దవ్, సీనియర్ నాయకులు మునిశం కరయ్య ఆదివారం ఆయన నివా సంలో మర్యాదపూర్వకంగా కల సి ఆయనకు పుష్ప గుచ్చాం అందజేసి అభినం దనాలు తెలిపి వైసిపి నాయకులకు, కార్యకర్త లకు అండగా ఉండాలని ఆయ నను కోరారు.



అనంతకు అభినందనలు తెలు పుతున్న ఎంపిటిసి సందీప్ యాదవ్.

## ఏకృత సర్వీసు రూల్స్ అమలు పరచండి లేదా మేనేజ్‌మెంట్ వారి పదోన్నతులు కల్పించండి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

ఉపాధ్యాయులకు ఏకృత సర్వీసు రూల్స్ ద్వారా పదోన్నతులు కల్పిం చాలని, అమలు చేయాలని అందుకు ప్రభుత్వం కృషి చేయాలని, అప్పటి వరకూ మేనేజ్‌మెంట్ వారి పదోన్నతులు కల్పించి, మండల పరిషత్ ఉపా ధ్యాయుల సర్వీస్, ఇతర అధికారాలను ఎమ్, ఈఓ-2లకు బదలా యించాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాస్ రావులు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి సర్వీస్ నిబంధనలు అమలు సాధ్యం కాని పక్షంలో మేనేజ్‌మెంట్ వారి పదోన్నతులు కల్పించాలని విన్నవించారు.

## బతకడానికి వచ్చినోలు అనటం సరికాదు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

ఆంధ్రవాళ్లు హైదరాబాద్‌కు బతకడానికి వచ్చారని, తిరిగి కెసిఆర్ ప్రభుత్వం వస్తే సీమంధ్ర వాళ్లను తరిమికోడతాం అన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి శాసన సభ సభ్యత్వం రద్దు చేయడాలని తెలంగాణ శాసన సభ స్పీకర్‌ని ఏపి స్టూడెంట్ జేఏసి జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ పోయిన తెలంగాణ శాసనసభ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్‌కి హైదరాబాద్ నగరంలో ఎక్కువ అసెంబ్లీ సీట్లు గెలవడానికి ఆంధ్రళ్లు ఓట్లు వేశారని గుర్తుకు చేశారు. అలాంటి వారిని బతకాడినికి వచ్చారని ఎలా అంటరని ప్రశ్నించారు. ఇద్దరి ఎమ్మెల్యే సమస్యలను ఇతరులపై ఆంధ్రళ్ళని, ఇలాంటి ఆంధ్ర ప్రాంతానికి చెందిన గాంధీ గారికి బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఎలా ఇచ్చిందని ప్రశ్నించారు. అన్నదమ్ములు విడిపోయి ఆత్మయుల కలిసి ఉన్న రెండు ప్రాంతాల ప్రజలను రెచ్చే గొట్టేలా వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ నుంచి కూడా స్పెషల్ చేయనున్నారు.

## సీతారాం ఏచూరికి ఘనంగా నివాళులు

కదిరి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

పోరాట యోధుడ, సీతారాం ఏ చూరికి సిపిఐ జిల్లా కార్యదర్శి వే మ యాదవ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం పట్ట ణం లోని ఆ పార్టీ కార్యాలయం లో సీతారాం ఏచూరిచిత్రపటానికి పూల మాలలు వేసి నివాలులు అర్పించారు. అనంతరం ఆ యన చేసిన సేవలను వారు కొనియా డారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి మియా కతలి, ఏఐటి యుసి నాయకులు మధుసాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.



సీతారాం చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సిపిఐ జిల్లా కార్యదర్శి వేమ యాదవ్

## ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎంపికను తీవ్రంగా ఖండిస్తున్నాం

అనంతపురం జిల్లా శాఖ ప్రకటన

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

ఏపీటీఎఫ్-257 రాష్ట్ర కార్యదరి ్శగా ఎలాంటి ఉద్యమాల్లో పాల్గొనని వ్యక్తి, జిల్లా సబ్ కమిటీ వ్యతిరేఖించిన వ్యక్తిని రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఏపీటీఫ్ జిల్లా శాఖ ఆదివారం ఒక ప్రకట నలో తెలిపింది. గతంలో రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్న బి.నరసింహులు పదవీ విరమణ పొందడంతో ఆ పోస్టు ఖాళీ అయిందని, రాష్ట్ర కార్యదర్శి ఎంపికపై ఇటీవల జిల్లా సబ్ కమిటీ సమావేశం నిర్వహించామని, 11 మంది సబ్ కమిటీ సభ్యులలో తొమ్మిది మంది సభ్యులు హనుమప్పకు మద్దతు తెలిపారని, మరొ ఇద్దరు మరొకరికి మద్దతు తెలపడంతో హనుమప్పను రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేయాలని తీర్మాణం చేసి రాష్ట్ర శాఖకు పంపించడం జరిగిందన్నారు. అయితే రాష్ట్ర శాఖ ఏకపక్షంగా నియంతృత్వపోకడలతో, ఏక్షపక్ష విధానాలకు పాల్పడుతూ జిల్లా శాఖ ప్రతిపాదించిన తీర్మానాన్ని పరిగణలోకి తీసుకోకుండా, కేవలం ఎటువంటి ఉద్యమాల్లో పాల్గొనని వ్యక్తి, జిల్లా సబ్ కమిటీ వ్యతిరేఖించిన వ్యక్తిని జిల్లాతో సంబంధం లేకుండా, జిల్లా అభిప్రాయాన్ని గౌరవించకుండా, ఏకపక్షంగా రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేయ డం జిల్లాను అవమానించడమేనని, దీని కార్యకర్తలు అందరూ గమనించాలని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షులు తీవ్రంగా రాష్ట్ర సంఘం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నిరసన తెలిపి సమావేశాన్ని బాయ్ కట్ చేయడం జరిగిందని ప్రకటనలో తెలిపారు.

# సీతారాంఏచూరి మృతికి సిపిఎం నాయకుల ఘననివాళి

యాడికి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాంఏచూరి మృతికి యాడికి సిపిఐ, సిపిఎం పార్టీల నాయకులు ఆదివారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సీతారాంఏచూరి మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థి నాయ కునిగా మొదలైన ఆయన జీవితం నిత్యం నిరుపేద బడుగు బలహీన వర్గా లు, కార్మికులు, ప్రజా పక్షాన నిలబడి సమస్యల పరిష్కారానికి అనేక పోరా టాలు చేసి గొప్ప నాయకుడయ్యారన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్‌రఫీ, సిపిఐ సీనియర్ నాయకులు లక్ష్మయ, చౌదయ్య, రామయ్య, స్టాంపు రైటర్ జూటూరు అబ్దుల్‌రజాక్, వెంకటయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు, వేముల పాడు సర్పంచు సాంబశివుడు, నాయకులు బండారు రాఘవ, రంగం ఓల య్య, కుళా యిరెడ్డి, బాలన్న, ఆదినారాయణరెడ్డి, జూటూరు మహబూబ్ రబ్బాని, జూ టూరు సర్ధార్, సిపిఎం మం డల కార్యదర్శి బషీర్ అహ్మద్, నాయకులు మోహన్, నారా యణస్వామి, సంజీవులు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



సీతారాంఏచూరి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## కదిరి డిఎస్‌పిగా శివనారాయణస్వామి

కదిరి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

కదిరి డిఎస్‌పిగా శివనారాయణస్వామిని నియమిస్తూ రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమల రావు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పని చే స్తున్న డిఎస్‌పి తిరుపతికి బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో కర్నూలు జిల్లా లో విధులు నిర్వహిస్తూ వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న శివనారాయ ణస్వామిని కదిరి డిఎస్‌పిగా నియమిస్తూ రాష్ట్ర అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.



కదిరి డిఎస్‌పి శివనారాయణస్వామి

## ఉరి వేసుకుని వృద్ధుడు ఆత్మహత్య

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో ఓ వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం రాత్రి చోటు చేసు కుంది. వివరాలు ఇలా వున్నాయి. పట్టణంలోని శివాలయం వీధిలో నివాసం వుంటున్న రామయ్య (60) అనే వృద్ధుడు ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీ సులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహా న్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసు పత్రికి తర లించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ఆత్మహత్య చేసుకున్న రామయ్య

## ఈ-క్రాప్ నమోదు గడువు పెంపు

పుట్లూరు, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్ పంటలకు ఈ-క్రాప్ నమోదు గడువును ప్రభుత్వం పొడిగిం చిందని మండల వ్యవసాయాధికారి కాత్యాయిని తెలిపారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ తొలుత ఈ నెల 15వతేదీ వరకు గడువు వుండగా తాజాగా ఈ నెల 30వతేదీ వరకు పొడిగించిందన్నారు. ఈ-క్రాప్ నమోదు చేస్తేనే పంటల బీమా అమలవుతుందని ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసిం దన్నారు. పిఎంఎఫ్‌బివై, వాతావరణ ఆధారిత పంటల బీమాను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఖరీఫ్ కాలానికి ఎంపిక చేసిన పంటలకు ఉచితంగా బీమా కల్పిస్తుండగా రబీకి రైతులు బీమా ప్రీమియం చెల్లించాల్సి వుంటుందని ఎఒ తెలియచేశారు.

## పశువుల దొంగతనం కేసులో నిందితులు అరెస్ట్

తాడిపత్రిరూరల్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

పశువుల దొంగతనం కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. గన్నెవారిపల్లికాలనీకి చెందిన పరమేష్, మనోహర్‌లకు చెందిన ఎనుములను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. ఈ సంఘటనపై బాధితులు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా ఆదివారం బాబు, మారుతి అనే ఇరువురిని అదుపులోకి తీసుకుని విచారించగా ఎనుములను అపహరించినట్లు బయటపడిందన్నారు. దీంతో వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.

## పుట్టినరోజు వేడుకలకు హాజరైన రమేష్‌రెడ్డి



వేడుకలకు హాజరైన రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

పట్టణంలోని రవితేజ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన పుట్టినరోజు వేడు కలకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న వారికి శుభాకా ంక్షలు తెలియచే శారు. ఈ వేడుకల్లో ఆయనతో పాటు పలువురు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై కేసు నమోదు





పోలీసులు స్వాధీనం చేసుకున్న ఇసుక టిప్పరు

యాడికి, సెప్టెంబరు 15, ప్రభాతవార్తః పెన్నానది నుం చి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పరును శని వారం రాత్రి పోలీసులు స్వాధీ నం చేసుకున్నారు. మం డల పరిధిలోని రాయలచెరు వులో గస్తీ తిరుగుతున్న పోలీసులకు ఇసుకను తరలి స్తున్న టిప్ప రు కనిపించడంతో పరిశీలి ంచగా ఎలాంటి బిల్లులు లేకుం డా తరలిస్తున్నట్లు గుర్తించా రు. సదరు వాహనాన్ని స్టేష న్‌కు తరలించగా కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ ఈరన్న తెలిపారు.

# నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేసిన వ్యక్తి సీతారాం ఏచూరి

కదిరి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

నిరంతరం ప్రజా శ్రేయస్సు, దేశ శ్రేయస్సు కోసం కృషి చేసిన వ్యక్తి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొ న్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక ఎన్‌జిఒ హోంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి సంస్కరణ సభ నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే అత్తారుచాంద్‌బాషా, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంభూపాల్, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్‌రెడ్డి, జనసేన నాయకులు బ్లూమూన్ శివశంకర్, సిపిఐ నాయకులు వేమాయాదవ్‌లు హాజరయ్యారు. సమావేశం కంటే ముందుగా సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. సీతారాం ఏచూరి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అన్నారు. నమ్మిన సిద్ధాంతాల కోసం జీవిత కాలం అలుపెరుగని పోరాటాలు సాగించిన ఆయన మరణం దురదృష్ట కరమన్నారు. తెలుగు గడ్డపై జన్మించి విద్యార్థి దశ నుంచే మంచి నాయకుడిగా, దేశ రాజకీయాల స్థాయికి ఎదిగారని కొనియాడారు. పార్లమెంట్‌లో, బయట ప్రజల గొంతు కుగా నిలిచారన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంభూపాల్ మాట్లాడుతూ.. సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుంచి పోరుబాటను ఎంచుకుని తుదిశ్వాస వరకు ప్రజల కోసం నిరంతరం పోరాడిన ప్రజా ఉద్యమ నాయ కుడు అన్నారు. ఉత్తమ పార్ల మెంటరీగా భారత రాజ కీయాల్లో మచ్చలేని నాయ కుడిగా ప్రజల స్వరాన్ని చట్ట సభల్లో తనదైన శైలిలో వినిపి ంచడం ఆయనకున్న ప్రత్యేకత అన్నారు. దేశంలో పేట్రేగుతున్న మత విద్వేశ రాజకీయాలను ఎప్ప టికప్పుడు ఎండగడుతూ ప్రజా పోరాటా లకు దిశ నిర్దేశం చేసిన మహో న్నత వ్యక్తి సీతారాం ఏచూరి అన్నారు. బిజెపి ఏతర రాజకీయ పార్టీలను ఏకం చేసి ఒక్క తాటిపైకి తీసుకొ చ్చిన గొప్ప మేధావి అన్నారు. ఆయన మరణం దేశ రాజకీయాల్లో తీరని లోటు అని దేశ ప్రజల అభివృద్ధి కోంస పరితపించిన సీతారాం ఏచూరి ఆశ యాలను కొనసాగించడం ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో చాలా అవసరం అన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బడా సుబ్బిరెడ్డి, వెంకటేష్, జిఎల్ నరసింహులు, సిఐటియు నాయకులు సాంబశివ, జగన్‌మో హన్, ముస్తక్, రామ్మోహన్, బాబ్‌జాన్, మహిళ నాయకురాళ్లు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


సంస్మరణ సభలో మాట్లాడుతున్న కదిరి ఎమ్మెల్యే కందికుంట

# నారాయణ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన మంత్రులు ఎమ్మెల్యేలు




చిలకం మధుసూధన్‌రెడ్డి మనువరాలు బేబి లిసామైరారెడ్డిని ఆశీర్వదిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

అనంతపురం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ చిలకం మధుసూధన్‌రెడ్డి మనుమరాలు బేబి లిసామైరారెడ్డి నారాయణ మ హోత్సవం కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు ఆదివారం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు రాంప్రసాద్‌రెడ్డి, సవితమ్మ, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల సునీత, మాజీ మంత్రి పల్లె రఘువీరారెడ్డి, అనంతపురం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ టిసి.వరుణ్, ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాల టిడిపి నాయ కులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హాజరై బేబి లిసామైరారెడ్డిని ఆశీర్వదించారు.

# అ'పూర్వ'ం...ఆ ఆత్మీయం

## : కోలాహలంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం - తీపి జ్ఞాపకాలను పంచుకున్న పూర్వ విద్యార్థులు

యాడికి(తాడిపత్రి), సెప్టెంబరు 15, ప్రభాతవార్త: యాడికి ఉన్నత పాఠశాలలో 1988 89 ఏడాది పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం అత్యంత ఆర్భాటంగా జరిగింది. యాడికి మండలం నుంచే కాకుండా హైదరాబాద్, ప్రొద్దుటూరు, హిందూపురం, కళ్యాణదుర్గం, అనంతపురం, తాడిపత్రి వంటి ప్రాంతాల నుంచి కూడా పూర్వ విద్యార్థులు తరలి రావడంతో పాఠశాల ఆవరణం పండగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఇందుకోసం పూర్వ విద్యార్థులు చేసిన ఏర్పాట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మొత్తం 53 మంది పూర్వ విద్యార్థులు, 10 మంది పూర్వ ఉపాధ్యాయులు ఈ అపూర్వ సమ్మేళనంలో భాగస్వాములయ్యారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన వేడుకలు సాయంత్రం 5 గంటల వరకు కొనసాగాయి. తమకు విద్యా బుద్ధులు నేర్పిన నాటి గురువులను చూసి పూర్వ విద్యార్థులు ఆత్మీయతకు లోనవగా, ఉపాధ్యాయులు తన్మయత్వానికి గురయ్యారు. ఈ సందర్భంగా నాటి తమ గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. తమ గురువులకు నూతన వస్త్రాలు, శీతలపానీయాలు నిల్వ ఉంచుకునే కేన్‌లను తమ జ్ఞాపకాలుగా అందించారు. తాము చదివిన పాఠశాల అభివృద్ధికి చిరు కానుకగా రూ.15 వేలు పాఠశాల ఉపాధ్యాయుడు చంద్రశేఖర్‌కు అందజేశారు. సాయంత్రం వరకు తమ తీపి జ్ఞాపకాలను ఒకరితో ఒకరు పంచుకొని సరదాగా గడిపారు. గురువులతో కలసి పూర్వ విద్యార్థులందరూ ఒకే వేదికపై ఆసీనులై ఫోటోల రూపంలో తియ్యటి అనుభూతులను తమ మదిలో నిక్షిప్తం చేసుకున్నారు.


అందరి మదిలో చెదరని జ్ఞాపకం

# ఫ్రెండ్స్ సహారా సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

## - శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకుని తాడిపత్రి పట్టణంలోని సిద్ధిబాష దర్గా వద్ద ఫ్రెండ్స్ సహారా సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి సంద ర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో వున్న వారికి రక్తదానం చేయడం అవసరమన్నారు. రక్తదానం చేయడం వల్ల మరొకరికి ప్రాణదానం చేసిన వారమవుతామన్నారు. అనంతరం రక్త దానం చేసిన వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ సహారా సభ్యులు కరీముల్లా, అలీ, అజీమ్, సోహెబ్, జిలాన్, షాహనవాజ్, షెక్షా, మహబూబ్‌బాష, అల్లాబకాష్, ఖాజా, మతపెద్దలు తాడిపత్రి ఖాజీ సయ్యద్ హయాద్ సాబ్, కెజిఎన్ పవర్ టూల్స్ రఫీ, దాదాఉ, రిహాన్, జాఫ ర్, ముస్తక్ అహ్మద్, ఆరీఫ్, కె. ఉస్మాన్, బాబావలి, ఇలియాజ్, చాంద్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.


సర్టిఫికెట్లు అందచేస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

## - ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

మడకశిర పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో సోమవారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి ఆధ్వర్యంలో నిర్వ హించే జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ జాబ్ మేళాలో అమర్ రాజా గ్రూప్ ఆఫ్ కంపెనీ ప్రతినిధులు పాల్గొంటారని వారు తెలిపారు. 10వ తరగతి ఇంటర్ ఐటిఐ పాస్ ఆర్ ఫెయిల్ అయిన మడకశిర నియోజ కవర్గంలో యువతి, యువకులు ఈ జాబ్ మేళాకు అర్హులన్నారు. విద్యా అర్హత సర్టిఫికెట్లతో 10 గంటలకు యాదవ కళ్యాణ మండపంలో జాబ్ మేళాకు యువతీ, యువకులు హాజరు కావాలని వారు తెలిపారు.


ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

# జూపూడిని కలిసిన ఎగ్గుల శ్రీనివాసులు

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జూపూడి ప్రభా కర్‌రావును వైసిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్య క్షులు ఎగ్గుల శ్రీనివా సు లు ఆదివారం కలిశారు. వైఎస్ఆర్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమి తులైన జూపూడి ప్రభాకర్ రావును వైఎస్ఆర్‌సిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎగ్గుల శ్రీనివాసులు మ ర్యాద పూర్వ కంగా కలిసి పుష్పగు చ్ఛాలు అందించి శాలువాతో సత్క రించారు. ఈ సందర్భంగా ఎగ్గుల శ్రీనివాసులు మాట్లాడుతూ.. వైఎస్ఆర్‌సి పిలో నే దళితులకు న్యాయం జరిగిందన్నారు. డిప్యూటీ సీఎం పదవి తోపాటు అనేక పదవులను దళితులకు అందించిన ఘనట వైఎస్. జగన్‌మో హన్‌రెడ్డికి మాత్రమే దక్కిందన్నారు. జూపూడి ప్రభాకర్‌రావుకు అధికార ప్రతినిధిగా పదవిని ఇచ్చి మరోమారు దళితుల పట్ల తనకున్న అభిమానాన్ని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చాటుకున్నారని ఆయన కొని యాడారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు జూపూడి ప్రభాకర్ రావు అధిరోహించాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు.


జూపూడి ప్రభాకర్ రావును సన్మానిస్తున్న ఎగ్గుల శ్రీనివాసులు

# అనంతకు మైనార్టీల సత్కారం


అనంతను సత్కరిస్తున్న మైనార్టీ నేతలు

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన మాజీ ఎంపి, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మైనార్టీ నేతలు ఆదివారం ఘనంగా సనా ్మనించారు. నగరంలోని అనంత వెంకటరామిరెడ్డి నివా సంలో రహమత్ నగర్ మసీదు కమిటీ పెద్దలతోపాటు పలువురు మైనా ర్టీలు కలిసి శాలువతో సత్కరించి పుష్ప గుచ్చాలు అందించి సన్మానించారు. వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులుగా అనంత వెంకటరామిరెడ్డి నియమితులు కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. అనంతపురం అర్బన్ నియోజక వర్గంలోమైనా ర్టీలకు గుర్తింపును ఇచ్చిన ఘనత అనంత వెంకటరామిరెడ్డికి దక్కుతుందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదే విధంగా సోమ వారం జరగనున్న మిలాన్ ఉన్ నబి వేడుకల్లో రహమత్ నగర్ మసీదులో అన్నదాన కార్యక్ర మం, కేశ దర్శనం కార్యక్రమానికి రావాలని వారు ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి ఆహ్వానించారు. కార్యక్రమంలో మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌస్‌బేగ్‌తోపాటు రహమత్ నగర్ మసీదు మత పెద్దలు పలువురు మైనార్టీలు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే దగ్గుపాటి మిలాన్‌ఉన్ నబి శుభాకాంక్షలు

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ నియోజక వర్గంలోని ముస్లిం సోదర, సోదరీమ ణులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మిలాన్ ఉన్ నబి శుభాకాంక్షలు తెలి యజేశారు. అల్లా ప్రపంచ శాంతి స్థాపన కోసం మహ్మద్‌ను చివరి ప్రవక్తగా నియమించాడని ముస్లిం లు భావిస్తార న్నారు. మహ్మద్ ప్రవక్త జన్మది నోత్సవమైన మిలాద్ ఉన్ నబి ముస్లింలకు అత్యం త పవిత్రమైన రోజు అన్నారు. మహ్మద్ ప్రవక్త బోధనలైన శాంతి, కరుణ, ధార్మిక చింతన, దాతృ త్వం, ఐకమత్యం, సర్వ మానవ సమానత్వం ప్రపంచమంతా వెల్లి విరియాలని ఆకాంక్షించారు.


ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

# ఎపియుడబ్ల్యూజె నూతన కార్యవర్గం ఎంపిక


ఎపియుడబ్ల్యూజె నూతన అధ్యక్ష, కార్యదర్శులను సన్మానిస్తున్న దృశ్యం


ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల కార్యవర్గం దృశ్యం


ఎపియుడబ్ల్యూజె నూతనజిల్లా అధ్యక్షులు పుల్లయ్యను సన్మానిస్తున్న వార్త పత్రిక విలేకరులు


ఎపియుడబ్ల్యూజె నూతనజిల్లా అధ్యక్షులు పుల్లయ్యను సన్మానిస్తున్న ట్రెజరర్ చౌడప్ప తదితరులు

పుట్టపర్తిటౌన్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా ఎపియుడబ్ల్యూజె నూతన కార్యవర్గంను ఆదివారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆది వారం పుట్టపర్తిలోని నిర్వహించి ఎపియుడబ్ల్యూజె సదస్సుకు శ్రీసత్య సాయి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్‌మీడియా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎపియుడబ్ల్యూజె శ్రీసత్య సాయి జిల్లా అధ్యక్షుడిగా చింతకాయల పుల్లయ్యను, ప్రధాన కార్యదర్శిగా డి. బాబు, ఉపాధ్యక్షులుగా బాలకృష్ణ, నందన్‌రెడ్డి, ఈశ్వరయ్య, వెంకట రమణ, సహాయ కార్యదర్శులుగా కుళ్ళాయప్ప, రామాంజినేయులు, జీవి. నారా యణ, బసప్ప, ఈసి సభ్యులుగా రాంప్రసాద్, గోపాల్, చక్రపాణి, గంగా ధర్, గణేష్, బాబా ఫక్రొద్దీన్, సాదక్‌వలి, విశ్వనాథ్ రెడ్డి, రవీంద్రారెడ్డి, రాంప్రసాద్, జయరాంరెడ్డి, మల్లికార్జున, శంకర్ రెడ్డి, రంగనాథ్, హరి, భుజం గరావు, షబ్బీర్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు పరిశీలకులుగా ఎపియుడబ్ల్యూజె కర్నూలు జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్, కార్యదర్శి అయ్యుబ్, కోశాధికారి చౌడప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా జయరాం, మాజీ కార్యదర్శిగా శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

**ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గం :** ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా శ్రీసత్యసాయి జిల్లా నూతన కార్య వర్గం ఎన్నిక ఆదివారం పుట్టపర్తిలో నిర్వహించారు. శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులుగా లెక్కల హరికృష్ణ, ప్రధాన కార్యదర్శిగా వి.శివకుమార్, ఉపా ధ్యక్షులుగా మణిగె నాగరాజు, లెక్కల సుధాకర్, లక్ష్మికాంత్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా మల్లికార్జున, ప్రసాద్, మహమ్మద్ జానీ, కోశాధికారిగా శివరా మకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా రామాంజినేయులు, మహేష్, సతీష్‌బాబు, శ్రీనివాసులు, అంజిప్రసాద్, ఎన్ ఎన్.నరసింహ, ఆంజనేయులు, టిసి గంగాధర్, రాజు నాగేంద్రలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యలను పాత్రికేయులు అభినందించారు.

# స్కూల్ గ్రాంట్ రాక...హెచ్‌ఎంల అవస్థలు...!

## మూడు సంవత్సరాలుగా ఇదే పరిస్థితి - ప్రతి నెల పెరిగిపోతున్న కరెంట్ బిల్లులు - సొంతంగా మెటీరియల్స్ కొనుగోలు చేస్తున్న హెచ్‌ఎంలు - తెలిసినా పట్టించుకోని విద్యాశాఖ, సమగ్రశిక్ష ఉన్నతాధికారులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

ప్రతి ఎడాది విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విడుదల చేయాల్సిన స్కూల్ గ్రాంట్స్‌ను విద్యాశాఖ, సమగ్రశిక్ష ఉన్నతాధికారులు మూడు సంవత్సరాలుగా విడుదల చేయకపోవడం గమనార్హం. దీంతో ప్రధానోపాధ్యాయులు తమ సొంత డబ్బుతోనే పాఠశాలలకు కావాల్సిన మెటీరియల్స్‌ను కొనుగోలు చేస్తున్నారు.

అనంతపురం జిల్లా వ్యాప్తంగా 1727 పాఠశాలలున్నాయి. ప్రభుత్వం విద్యార్థుల సంఖ్యను బట్టి గ్రాంట్‌ను నిర్ణయించింది. అందులో ఒకటి నుంచి 30 మంది విద్యార్థులుంటే రూ.10 వేలు, 31 నుంచి 100 మంది ఉంటే రూ.25 వేలు, 101 నుంచి 250 మంది ఉంటే రూ.50 వేలు, 251 నుంచి 1000 మంది ఉంటే రూ.75 వేలు, 1000 పైన విద్యార్థులు ఉంటే రూ.లక్ష రుపాయిల ప్రకారంగా ప్రతి ఎడాది విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ప్రభుత్వం విద్యాశాఖలోని సమగ్రశిక్ష ద్వారా పాఠశాలలకు గ్రాంట్‌ను విడుదల చేసేది. ఆ గ్రాంట్‌తో ప్రధానోపాధ్యాయులు పాఠశాలల్లో ఏదైనా రిపేర్ ఉంటే వాటిని మరుమత్తులు చేయించుకోవడం, కరెంట్ బిల్లు చెల్లించడం, చాక్‌పీసులు, డస్టర్లు, వైట్ పేపర్లు, చార్టులు, టీచింగ్ ఉపకరణాలు, మరుగుదొడ్ల శుభ్రం చేయడానికి కావాల్సిన మెటీరియల్‌ను కొనుగోలు చేయాల్సివుంది. కానీ 2022-23 విద్యా సంవత్సరం, 2023-24 విద్యా సంవత్సరంతో పాటు ప్రస్తుత 2024-25 విద్యా సంవత్సరం తో పాటు గత మూడేళ్లుగా స్కూల్ గ్రాంట్స్‌ను విడుదల చేయలేదని ప్రధానోపాధ్యాయులు వాపోతున్నారు. దీంతో ప్రధానోపాధ్యాయులు తమ సొంత డబ్బుతో పాఠశాలలకు కావాల్సిన మెటీరియల్స్‌ను కొనుగోలు చేస్తున్నారు. పాఠశాలలకు సంబంధించిన కరెంట్ బిల్లులను చెల్లించకూడదని గత విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. కానీ అందుకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయకపోవడంతో విద్యుత్ శాఖ సిబ్బంది ప్రతి నెల పాఠశాలలకు వచ్చి కరెంట్ బిల్లు తీసి ప్రధానోపాధ్యాయులకు అందజేసి చెల్లించాలని ఒత్తిడి చెస్తున్నారని పలువురు ప్రధానో పాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డీఈవో, ఏపీసీ, డీవైఈవో, ఎంఈవోలు పాఠశాలల తనిఖీలకు వచ్చినప్పుడు ఫ్యాన్లు, లైట్లు ఎందుకు పనిచేయడం లేదని, చిన్న చిన్న మరుమత్తులు ఎందుకు చేయించుకోవడం లేదని తమను ప్రశ్ని స్తున్నారని, తమకు స్కూల్ గ్రాంట్ రావడం లేదని చెబితే ఏమాత్రం పట్టించుకోవడం లేదని పలువురు ప్రధానోపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. కనీసం ఇప్పటికైనా విద్యాశాఖ, సమగ్రశిక్ష ఉన్నతాధికారులు స్పందించి గత రెండేళ్ల బకాయిలతో పాటు ప్రస్తుత విద్యా సంవత్సరంకు సంబంధించిన స్కూల్ గ్రాంట్స్‌ను కూడా వెంటనే విడుదల చేయాలని, అలాగే కరెంట్ బిల్లులు చెల్లింపులపై కూడా స్పష్టత ఇవ్వాలని ప్రధానోపాధ్యాయులు కోరు తున్నారు. ఈ సమస్య ఒక్క అనంతపురం జిల్లాలోనే కాదు...రాష్ట్ర వ్యా ప్తంగా అన్ని జిల్లాలో ఇదే సమస్య వుంది. అయితే దీనిపై విద్యాశాఖ, సమగ్రశిక్ష ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.

**సొంత డబ్బుతో మెటీరియల్ కొనుగోలు చేస్తున్నాము : హెచ్‌ఎంఎ జిల్లా ప్రధాన కార్యదర్శి యు.బాలమురళీకృష్ణ**


బాలమురళీకృష్ణ

ప్రస్తుత విద్యా సంవత్సరంతో కలిసి మూడు సంవత్సరాలుగా గత ప్రభుత్వం స్కూల్ గ్రాంట్స్‌ను విడుదల చేయలేదు. కానీ పాఠశాలల్లో కార్యక్ర మాలు, వివిధ పోటీలు నిర్వహించి ప్రైజులు ఇవ్వాలని చెబుతున్నారు. దీంతో హెచ్‌ఎంలు సొంత డబ్బుతో కావాల్సిన మెటీరియల్స్‌ను కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుత ప్రభు త్వం అయినా స్కూల్ గ్రాంట్‌ను వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాము.

**గ్రాంట్ రాక హెచ్‌ఎంలకు అవస్థలు : ఎస్సీ ఎస్టీ హెచ్‌ఎం, ఎంఈవో సంఘం జిల్లా అధ్యక్షులు టి.సుబ్రమణ్యం**


సుబ్రమణ్యం

పాఠశాలలకు స్కూల్ గ్రాంట్ రాక హెచ్‌ఎంలు అవస్థలు పడుతున్నారు. పాఠశాలల్లో చిన్న చిన్న మరుమత్తులకు కావాల్సిన మెటీరియల్, ఇతర టీచింగ్ మెటీరియల్‌ను హెచ్‌ఎంలు సొంత డబ్బుతో కొనుగోలు చేస్తున్నారు. స్కూల్ గ్రాంట్‌ను గత ప్రభుత్వం ఇవ్వలేదు. ప్రస్తుత కూటమి ప్రస్తుతం త్వరగా గ్రాంట్‌ను విడుదల చేస్తుందని ఆశిస్తున్నాము.

**దశల వారీగా గ్రాంట్స్‌ను విడుదల చేస్తాం: సమగ్రశిక్ష ఏపీసీ నాగరాజు**


ఏపీసీ నాగరాజు

.ప్రస్తుత విద్యా సంవత్సరంతో కలిపి మూడు సంవత్సరాలుగా పాఠశాలలకు స్కూల్ గ్రాంట్స్ ఇవ్వలేదన్న మాట వాస్తవమే. ప్రస్తుతం 42 పిఎం శ్రీ స్కూల్స్‌కు రూ.లక్ష చొప్పున గ్రాంట్ విడుదల చేశాము. మిగిలిన అన్ని స్కూల్స్‌కు కూడా దశల వారీగా స్కూల్ గ్రాంట్‌ను విడుదల చేస్తాము.

# దేశాభివృద్ధిలో ఇంజనీర్లదే కీలక పాత్ర

## - జేఎన్‌టియు విసి సుదర్శన్‌నావు

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

దేశాభివృద్ధిలో ఇంజనీర్లదే కీలక పాత్ర అని జేఎన్‌టియు విసి సుదర్శన్ రావు పేర్కొన్నారు. ఇంజనీర్స్‌డే పురస్కరించుకుని జేఎన్ టియు ప్రాంగణం లోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి జేఎన్‌టియు విసి సుదర్శన్‌రావు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంతోపాటు ప్రపంచం గర్వించ దగ్గ ఇంజనీర్‌గా మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఖ్యాతి గడించారని కొనియా డారు. ప్రపంచంలోనే అత్యధికంగా ఇంజనీర్లను తయారు చేస్తున్న దేశాలలో భారతదేశం ఒకటి కావడం ప్రతి ఒక్కరూ గర్వించ దగ్గ విషయమన్నారు. భావి ఇంజనీర్లంతా మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో ఓఎస్‌డి విసి దేవన్న, జేఎన్ టియు ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి తోపాటు పలువురు డైరెక్టర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.


విశ్వేశ్వరయ్య విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జేఎన్‌టియు విసి సుదర్శన్‌నావు

# ఆర్టిఓ కార్యాలయం తనిఖీ చేసిన రవాణా శాఖ మంత్రి

## - సదుపాయాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి

ధర్మవరం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

ధర్మవరంలోని మార్కెట్ యార్డులో నూతనంగా ప్రారంభించిన మోటర్ వాహన తనిఖీ అధికారి యూనిట్ కార్యాల యాన్ని రవాణా శాఖ మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి కార్యా లయ పరిస్థితులు, ఇతరాత్ర విషయాలపై అసహనం వ్యక్తం చేశారు. అనం తరం ఆర్టిఓ అధికారులతో కార్యాలయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అక్క డి సదుపాయాలు చూసి, రేకుల షెడ్డులో ఉన్న కార్యా లయమును చూసి మీరు ఎలా పని చేస్తున్నారని సిబ్బందిని ఆశ్చ ర్యంగా అడిగారు మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి, అంతేకాకుండా ఒకింత అసహనం వ్యక్తం చేస్తూ అనుకూల పరిస్థితులను గూర్చి ఆలోచించి అనువైన ప్రాంతాన్ని త్వర లో ఎన్ను కుంటామని తెలిపారు. అనంతరం కార్యాలయం ఆవరణంలో మొక్క లను నాటారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ఆర్టిఓ కరుణ సాగర్‌రెడ్డి, ఎంవిఐ వర ప్రసాద్, రాణిల తోపాటు తదితరులు పాల్గొన్నారు.


మొక్కలను నాటుతున్న రవాణా శాఖ మంత్రి

# కన్నయ్యనాయుడు నేటి తరం ఇంజనీర్లకు స్ఫూర్తి దాయకం

## - తుంగభద్ర గేటు విషయంలో ఆయన ఆలోచన తీరు అద్భుతం - ఇంజనీరింగ్ డే సందర్భంగా కన్నయ్యనాయుడుకి సన్మానించిన ఎమ్మెల్యే దగ్గుపాటి


గణపతి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్


ఇంజనీర్ కన్నయ్యనాయుడుని సన్మానిస్తున్న ఎమ్మెల్యే

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ జల వనరులశాఖ సాంకేతిక విభాగం సలహాదారులు కన్నయ్య నాయుడు నేటి తరం ఇంజనీర్లకు ఆదర్శమని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. హైదరాబాద్‌లోని మియాపూర్‌లో గల మాతృశ్రీనగర్ వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కొలువు దీరిన గణనాథుని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ సాంకేతిక సలహాదారుడు కన్నయ్య నాయుడులు దర్శించు కున్నారు. వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, కన్నయ్య నాయుడులు పాల్గొన్నారు. అనంతరం ఇంజనీర్స్‌డే సందర్భంగా కన్నయ్య నాయుడును ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఘనంగా సాన్మనించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశ ప్రగతిలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమ న్నారు. నేడు ప్రజలకు అనేక అంశాలు సులభతరంగా అందుతున్నాయంటే అది ఇంజనీర్ల ప్రతిభేనన్నారు.

# వరద బాధితులకు అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ అండ

## - రూ.2,01000 చెక్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి అందజేత


ముఖ్యమంత్రికి చెక్‌ను అందజేస్తున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, కుమారుడు

అనంతపురం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో

విజయవాడ వరద బాధి తులకు అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ అం డగా నిలిచారు. విజ య వాడ వరద బాధితుల సహాయార్థం రూ. 2,01,000లను అం దజేయగా అందుకు సంబ ంధించిన చెక్‌ను ఆదివారం హైదరాబాద్‌లో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు నివాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి ఎంపి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపి అంబికా లక్ష్మినా రాయణ మాట్లాడుతూ.. వరద బాధితులకు తమ వంతు సాయంగా 2 లక్షల 1000 రూపాయలను అందజేయడం జరిగిందని ఎంపి తెలిపారు. ఇందుకు సంబంధించిన చెక్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రికి అందజేశామన్నారు. తమ కూటమి ప్రభుత్వం వరద బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటు ందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి తనయుడు అంబికా వీక్షిత్ పాల్గొన్నారు.